# హాస్పిటల్లో చికిత్స పొందుతూ యువతి మృతి

**- ఆవేదన వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట-మన్ననూర్ ప్రధాన రహదారిపై ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. అచ్చంపేట మండలం బోల్గాట్ పల్లి గ్రామం వద్ద ఉన్న చంద్రశేఖర్ వంతెన సమీపంలో అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టీజీ 31 జెడ్ 0057) ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైకు నడుపుతున్న మహంకాళి మహేష్ అనే వ్యక్తి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు అనే విషయం తెలిసిందే. బైక్ వెనుక భాగంలో కూర్చున్న పల్లవి తీవ్రంగా గాయపడగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. హాస్పిటల్లో చికిత్స పొందుతున్న అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి గ్రామానికి చెందిన పల్లవి సోమవారం తుదిశ్వాస విడిచింది. సమాచారం అందుకున్న అచ్చంపేట ఎస్సై సద్దాం హుస్సేన్ ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నల్లమలలో శ్రీ సద్గురు సంతు సేవాలల్ పుణ్యక్షేత్రం

**- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన**



నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి మద్దిమడుగు దేవస్థాన ప్రాంగణంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ పుణ్యక్షేత్రాన్ని నిర్మిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా అద్భుతమైన క్షేత్రాన్ని నిర్మిస్తామని అదేవిధంగా వచ్చే ఏడాది శ్రీ సద్గురు సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను అక్కడే నిర్వహిస్తామని తెలిపారు. ఈ నిర్ణయంపై నాగర్ కర్నూల్ జిల్లా మరియు అచ్చంపేట నియోజకవర్గం కిరణ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా దట్టమైన నల్లమల అడవుల్లో సేవాలాల్ విగ్రహం ప్రతిష్టించడం ఎంతో ఆనందం కలిగిస్తుందని తెలిపారు.

# కారును ఢీ కొట్టిన బైక్.... ఒకరు మృతి

**- శ్రీశైలం వెళ్లి వస్తుండగా జరిగిన ప్రమాదం**



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలో దోమల పెంట గ్రామ సమీపంలో ఉన్న ఆక్టోపస్ వ్యూ పాయింట్ దగ్గర శ్రీశైలం నుండి ఆమనగల్ వెళ్తున్న కారు (టీఎస్ 11 యు బి 8531) మరియు సంగారెడ్డి నుండి శ్రీశైలం వస్తున్న బైక్ (టీఎస్ 15 ఎఫ్.డి 4022) ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులోని నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బైక్ నడుపుతున్న కృష్ణ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న వెంటనే దోమలపెంట పోలీసు బృందం అక్కడికి చేరుకొని కృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కార్ డ్రైవర్ జైపాల్ నాయక్ సాజి బాండ తండా ఆమనగల్ కి చెందిన వారని తెలిపారు. ఈగల పెంట ఎస్సై జయన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నానో వైద్యంపై అంతర్జాతీయ వర్క్‌షాప్ ప్రారంభం

**- విదేశీ నిపుణుల ఉపన్యాసాలు ఆకర్షణ...**

**- ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్‌పై ఆరు రోజుల మేధోమథనం**

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎస్‌పిఎఆర్సి పథకం కింద "నానోథెరానోస్టిక్స్-ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్ వైపు ఒక అడుగు" శీర్షికతో ఆరు రోజుల అంతర్జాతీయ వర్క్‌షాప్ సోమవారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 16 నుంచి 21 వరకు జరిగే ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొంటున్నారు. కెనడాలోని యూనివర్సిటీ అఫ్ ఒట్టవ కు చెందిన నానోథెరానోస్టిక్స్ రంగ నిపుణులు ప్రొఫెసర్ సురేష్ గడ్డే, ప్రొఫెసర్ లీషెంగ్ వాంగ్ పాల్గొనడం వర్క్‌షాప్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నానో సాంకేతికత ఆధారిత నిర్ధారణ విధానాలు, లక్ష్యిత చికిత్స పద్ధతులు, ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్‌లో తాజా పరిశోధన ధోరణులపై వారు సమగ్ర ఉపన్యాసాలు అందించారు. ప్రారంభోత్సవంలో సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయి అకడమిక్--పరిశోధన సహకారాలను బలోపేతం చేయడంలో ఎస్‌పిఎఆర్సి పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు భారత పరిశోధన వ్యవస్థను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లడంలో దోహదపడతాయని తెలిపారు. ఐఆర్ఈఏ డీన్ ప్రొఫెసర్



ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రపంచ అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలతో దీర్ఘకాలిక భాగస్వామ్యాల ద్వారా భారత పరిశోధన నాణ్యతను, ప్రభావాన్ని పెంపొందించడమే ఎస్‌పిఎఆర్సి లక్ష్యమని వివరించారు. అధ్యాపకులు, పరిశోధకుల పరస్పర మార్పిడి ద్వారా అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను స్వీకరించి జాతీయ అంతర్జాతీయ సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చని పేర్కొన్నారు. వర్క్‌షాప్ సమన్వయకర్తలు ప్రొఫెసర్ రఘు చిత్తా, ప్రొఫెసర్ పి.వి. శ్రీలక్ష్మి, విభాగాధిపతి డాక్టర్ సంతోష్ పెంటా మాట్లాడుతూ, నానోథెరానోస్టిక్స్ వ్యాధుల ముందస్తు నిర్ధారణ, లక్ష్యిత చికిత్స, వ్యక్తిగత వైద్యంలో పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. ప్రయోగశాల పరిశోధనలను వైద్య అనువర్తనాలతో అనుసంధానించేందుకు ఇటువంటి అంతరశాస్త్రీయ వేదికలు అవసరమని తెలిపారు. పరిశోధన సహకారాల విస్తరణ, జ్ఞాన పరస్పర మార్పిడి, ట్రాన్స్‌లేషనల్ ఫలితాల వేగవంతం ఈ వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యాలని నిర్వాహకులు వెల్లడించారు. గ్లోబల్ అకడమిక్ భాగస్వామ్యానికి కట్టుబడి ఉన్న సంస్థ దృక్పథానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

# జాతీయ హాకీ పోటీలకు హుజూరాబాద్ క్రీడాకారుల ఎంపిక

**- ఢిల్లీలో జరిగే అఖిల భారత సివిల్ సర్వీసుల పోటీల్లో జిల్లా ప్రతిభకు గుర్తింపు**



ఢిల్లీలో ఈ నెల 17 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న అఖిల భారత సివిల్ సర్వీసుల హాకీ పోటీలకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపిక కావడం ప్రాంతానికి గర్వకారణంగా మారింది. ముల్కనూర్ జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో శారీరక విద్య ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సాదుల శ్యాంసుందర్ జట్టులో చోటు దక్కించుకోగా, సహకార శాఖలో సీనియర్ పరిశీలకుడిగా ములుగు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మాటూరి రాజేష్ కూడా ఎంపికయ్యారు. మాటూరి రాజేష్ గతంలో బెంగళూరు, కురుక్షేత్ర, చండీగఢ్, రాయపూర్, రాంచి, భోపాల్, భువనేశ్వర్ నగరాల్లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో జట్టుకు నాయకత్వం వహించి విశేష ప్రతిభ కనబరిచారు. కాకినాడలో జరిగిన పోటీల్లోనూ రాణించి గుర్తింపు పొందారు. ఇద్దరి ఎంపికపై హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి, బండ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు. జిల్లా క్రీడారంగానికి ఇది మరో విజయంగా పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులకు స్థానికులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొత్తగూడెం న్యాయవాదుల విధులు బహిష్కరణ..



కొత్తగూడెం : హైదరాబాద్ లో అత్తపూర్ న్యాయవాది మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు నిరసనగా ఫేడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఫర్ తెలంగాణ ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపి కృష్ణ అధ్యక్షతన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి న్యాయవాది మహమ్మద్ ఖదీర్ దారుణ హత్య కు నిరసనగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమ వారం విధులు బహిష్కరణ చేశారు. అనంతరం ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపి కృష్ణ అధ్యక్షతన కోర్టు గేట్ బయట ప్లకార్డ్ లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ కు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వలను గోపి కృష్ణ డిమాండ్ చేశారు. న్యాయవాదులకు సంరక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఫేడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఫర్ తెలంగాణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లను జనపరెడ్డి గోపి కృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు హన్మంతరావు, చిరంజీవి రావు, పి. నాగేశ్వరరావు, కే.పుల్లయ్య, మన్మోహన్, యెర్రాపాటి కృష్ణ, శ్రీధర్, మహమ్మద్ సాదిక్ పాషా, మారపాక రమేష్, మహేష్, చిన్ని కృష్ణ, విజయ్, రమేష్, ఏర్ర శ్రీను, మధన్ మోహన్, కేపి, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా మిత్రుల ఆధ్వర్యం లో ఘనంగా బిజెపి సైదా పుట్టినరోజు వేడుకలు



ఎన్టీఆర్ జిల్లా నందిగామ లో గల నందిగామ టివి కార్యాలయం లో ఆదివారం రోజున బిజెపి పార్టీ రాష్ట్ర మైనారిటీ సీనియర్ నాయకులు బిజెపి. సైదా వారి 78 వ పుట్టిన రోజు వేడుకలు మీడియా మిత్రుల ఆధ్వర్యం లో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్ కట్ చేసిన బిజెపి సైదా ఈ సందర్భంగా మీడియా మిత్రులు బిజెపి సైదా వారిని శాలువా తో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎంతో మంది చదువుకొనే పేద విద్యార్థులకు సహాయం చేసిన బిజెపి సైదా వారు ఆయురారోగ్యాలు తో రాబోయే రోజుల్లో ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని మీడియా మిత్రులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో మీడియా మిత్రులు గాడిపర్తి సీతారామారావు యస్.కె షాబాన్ భాషా బి. సీతారామరాజు తేజ ఇక్బాల్ నరసింహారావు అరిగెల గోపయ్య స్వామి (సూర్య) టోని బిజెపిపార్టీ నాయకురాలు రజియ తదితరులు పాల్గొన్నారు

# మడికొండ మెట్టుగుట్టలో అగ్నిగుండాల మహోత్సవం వైభవం

**- కులమత భేదాలకు అతీతంగా భక్తుల సందడి**



వరంగల్ సమీపంలోని మడికొండ మెట్టుగుట్ట దేవాలయంలో నిర్వహించే అగ్నిగుండాల వేడుక ఈసారి కూడా భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా కొనసాగుతోంది. ప్రతి ఏడాది జరిగే ఈ కార్యక్రమం ప్రాంతీయంగా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. కుల, మత భేదాలకు అతీతంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వేడుకకు విశేష ఆకర్షణగా నిలుస్తోంది. మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు అగ్నిగుండాల్లో నడుస్తూ తమ విశ్వాసాన్ని చాటుతున్నారు. మడికొండ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జి. జయరాజు వరుసగా మూడేళ్లుగా ఈ అగ్నిగుండాల కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్నారు. భక్తులతో కలిసి అగ్నిగుండాల్లో నడుస్తూ తన మొక్కులు తీర్చుకుంటూ భక్తి పరవశాన్ని వ్యక్తం చేస్తున్నారు. వేడుకల సందర్భంగా ఆలయ పరిసరాల్లో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. మడికొండ మెట్టుగుట్టలో జరుగుతున్న అగ్నిగుండాల మహోత్సవం సామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ భక్తి వైభవాన్ని ప్రతిబింబిస్తోంది.

# లింగన్నపేటలోఘనంగా శివరాత్రి వేడుకలు బిశివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు..



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని శ్రీ గౌరీ నీలకంఠేశ్వర దేవాలయం శివరాత్రి సందర్భంగా మండలంతో పాటు వివిధ గ్రామాల్లో శివాలయాల్లో శివనామస్మరణతో మార్మోగాయి సోమవారం రోజు అతి పురాతన కాకతీయుల నాటి దేవాలయం శ్రీ గౌరీ నీలకంఠేశ్వర దేవాలయంవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులుకు ఆ పరమేశ్వరుడు మొక్కుకున్న భక్తులకు కోరికలు తీర్చే దేవాలయం అని నమ్ముతారు అనంతరం దీపాదన చేసి మొక్కులు చెల్లించుకున్నారు శివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీతో శివాలయాలు కిటకిటిలాడాయి ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కూదేల్లి సత్యనారాయణ, సభ్యులు కడవేర్గు కిష్టయ్య, అక్కల సిద్దిరాములు,బోడ రాములు,కడవేర్గు రాజేశం, నర్సింలు, బుచ్చి నర్సింలు, కూదేల్లి భూమలింగం, జలందర్,నాగేంద్రం, కృష్ణమూర్తి, మల్లేశం, అక్కల నర్సింలు, రాజు, బాలరాజు, శ్రీశైలం,చింత శ్రీను,కూదేల్లి కిరణ్ కుమార్ గార్లు పాల్గొన్నారు.హరిహర దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా శివ కళ్యాణం లింగన్నపేట గ్రామంలో హరిహర దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా శివ కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొని తీర్థప్రసాదాలు హరిహర

# మున్సిపల్ చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ నాయత్వములో సోమవారం కామారెడ్డి నూతన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఇప్ప ఉమారాని శ్రీనివాస్ కి శుభకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ గుప్తా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండ్ల రాజు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, కౌన్సిలర్ షేరు బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు నాగరాజ్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి తదతరులు శుభాకాంక్షలు తెలిపారు.



Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149